teenmaardesk@gmail.com

RNI no TELTEL/2021/86151

# తీన్మార్

నేటి వాస్తవాలు...

తెలుగు దిన పత్రిక

ములుగు | సంపుటి : 02 | సంచిక : 404 | చీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | సోమవారం | 17 జూన్ 2024 | పేజీలు : 08 | వెల ₹5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar,Nizamabad, Adilabad.


## హైదరాబాద్ వాహనదారులకు అలర్ట్

### పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ ఆంక్షలు



హైదరాబాద్, జూన్ 16 (తీన్మార్ న్యూస్): హైదరాబాద్ వాహనదారులకు అలర్ట్. సోమవారం జూన్ 17న నగరంలోని పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ ఆంక్షలు అమల్లో ఉండనున్నాయి. ముస్లింల ముఖ్య పండుగల్లో ఒకటైన బక్రీద్ సందర్భంగా ఈ ట్రాఫిక్ ఆంక్షలు అమలు చేస్తున్నారు. ప్రార్థనల కోసం ముస్లింలు పెద్ద ఎత్తున వచ్చే మాసబ్ ట్యాంక్ సమీపంలోని మీరాలం దర్గా, హాకీ గ్రౌండ్, లంగర్‌హౌజ్ పరిసరాల్లో ట్రాఫిక్ ఆంక్షలు అమల్లో ఉంటాయని హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు వెల్లడించారు.



## జస్టిస్ నర్సింహారెడ్డి వైదొలగాలని అనడం ధిక్కరణకు నిదర్శనం

### కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్

హైదరాబాద్, జూన్ 16 (తీన్మార్ న్యూస్): చట్టబద్ధ విచారణ కమిషన్‌నే తప్పుపట్టేలా, కమిషన్ చైర్మన్ జస్టిస్ నర్సింహారెడ్డి వైదొలగాలని మాజీ సీఎం కేసీఆర్ ఇచ్చిన రాతపూర్వక వివరణ, బెదిరింపులతో కూడిన లేఖ ముమ్మాటికీ ధిక్కరణకు నిదర్శనమ ని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మండిపడ్డారు. కమిషన్ నోటీసులకు వివరణ ఇస్తే

మిగతా 2 లో



## బీజేపీలో బీఆర్ఎస్ విలీనంకాక తప్పదు

### మంత్రి కోమటి రెడ్డి వెంకట్‌రెడ్డి వాఖ్యలు

నల్లగొండ, జూన్ 16 (తీన్మార్ న్యూస్): బీజేపీలో బీఆర్ఎస్ పార్టీ విలీన ప్రయత్నాలు ముమ్మరంగా జరుగుతున్నాయని, ఎప్పుడైనా విలీనంకాక తప్పదని మంత్రి కోమటి రెడ్డి వెంకట్‌రెడ్డి పేర్కొన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో జరిగిన ఫోన్ ట్యాపింగ్ నేడు ఆ పార్టీ మెడకే చుట్టుకుందని కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు.



# బోనం.. ఘనం

## బోనాల పండుగకు "ఘనంగా" ఏర్పాట్లు

- జులై 7న గోల్కొండ బోనాలతో పండుగ ప్రారంభం
- జులై 29న అంబారీ ఊరేగింపు ఉత్సవంతో ముగింపు
- పలు శాఖల అధికారులకు ఆదేశాలు జారీ
- అధికారులతో దేవాదాయ శాఖ మంత్రి సమీక్షా సమావేశం
- 28 ఆలయాల్లో పట్టు వస్త్రాలు సమర్పించనున్న సర్కార్

హైదరాబాద్, జూన్ 16 (తీన్మార్ న్యూస్): బోనాల పండుగను ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ తెలిపారు. జులై 7న గోల్కొండ బోనాలతో పండుగ ప్రారంభమై జులై 29న అంబారీ ఊరేగింపు ఉత్సవంతో ముగుస్తుందని ప్రకటించారు. జులై 21న సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి బోనాలు, 22న ఉదయం 9.30కు రంగం

మిగతా 2 లో







## ఏ విచారణకైనా సిద్ధం అన్న కెసిఆర్

# 3నెలల్లోనే మరిచారా..?

## అసలు ఆ కమిషన్‌కు అర్హత లేదు : కెసిఆర్

- కమిషన్ విచారణ నుంచి స్వచ్ఛందంగా తప్పుకోవాలంటూ లేఖ
- రాష్ట్ర ఆవిర్భావ వేడుకల్లో మాట్లాడే అవకాశం ఇవ్వలేదు
- అందుకే ఆవిర్భావ దినోత్సవానికి హాజరుకాలేదు

తెలంగాణ ఆవిర్భావ వేడుకల్లో నాకు మాట్లాడే అవకాశం ప్రభుత్వం ఇవ్వలేదు. అందుకే తెలంగాణ ఆవిర్భావ దినోత్సవానికి హాజరుకాను అని ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం పంపిన ఆహ్వానాన్ని తిరస్కరిస్తూ మాజీ సీఎం కేసీఆర్ ఇరవై రెండు పేజీల లేఖ రాశారు.

తెలంగాణ బ్యూరో, జూన్ 16 (తీన్మార్ న్యూస్): తన పదేండ్ల హయాంలో ప్రతిపక్ష పార్టీల నేతలెవరినీ తెలంగాణ ఆవిర్భావ వేడుకల్లో ఆయన మాట్లాడించిన సంప్రదాయం లేదు. తొమ్మిదేండ్లు నిండంగనే పదేండ్ల వేడుకలు నిర్వహించిన కేసీఆర్ ఆ వేడుకల్లోనూ ప్రతిపక్షాలకు మాట్లాడేంత చోటు ఇచ్చిన దాఖలాలు లేవు. కానీ తనకు చోటు లేదని వేడుకలకు దూరంగా ఉండటం ఉద్యమ నేతగా తన స్థాయిని ఆయనే తగ్గించుకున్నట్లయింది. ఇప్పుడు విద్యుత్తు విభాగంలో జరిగిన అవినీతి అవకతవకలపై

మిగతా 2 లో

## తెలంగాణలో గనుల వేలంపై కేంద్రం సీరియస్

- గడిచిన తొమ్మిదేళ్లలో తెలంగాణలో ఒక్క మినరల్ బ్లాక్ కూడా వేలం వేయలేదు
- జూన్ 30 నాటికి ఆరింటికి వేలం పూర్తి చేయాలని కేంద్రం స్పష్టం



తెలంగాణ బ్యూరో, జూన్ 16 (తీన్మార్ న్యూస్): తెలంగాణలో గనుల వేలంపై కేంద్రం సీరియస్ అయ్యింది. గడిచిన తొమ్మిదేళ్లలో తెలంగాణ ప్రభుత్వం ఒక్క మినరల్ బ్లాక్‌ను కూడా వేలం వేయలేదని కేంద్ర గనుల శాఖ పేర్కొంది. జూన్ 30 నాటికి కనీసం ఆరింటికి వేలం పూర్తి చేయాలని కేంద్ర ప్రభుత్వం ప్రస్తుత తెలంగాణ సర్కారుకు స్పష్టం

మిగతా 2 లో



## ప్రభుత్వమిచ్చే రుణాలను సద్వినియోగం చేసుకోవాలి

- మహిళా సంఘాలకు రాష్ట్ర మంత్రి సూచనలు
- రాష్ట్ర మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క

హైదరాబాద్, జూన్ 16 (తీన్మార్ న్యూస్): మహిళా సంఘాలు ప్రభుత్వమిచ్చే రుణాలను సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర పంచాయితీ రాజ్ శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క సూచించారు. శనివారం హైదరాబాద్లోని గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ-గ్రామీణాభివృద్ధి సంస్థ కార్యాలయంలో 'ఎస్హెచ్జీ-బ్యాంక్ లింకేజి

మిగతా 2 లో



## ఆగస్టు 1 నుండి పెరగనున్న భూముల రేట్లు

- ఉత్తర్వులు జారీ చేసిన స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ
- బహిరంగ రేటుకు తగ్గట్టుగా ప్రభుత్వ మార్కెట్ విలువ పెంపు
- ఏరియాను బట్టి భూముల విలువ సవరణలు

తెలంగాణ బ్యూరో, జూన్ 16 (తీన్మార్ న్యూస్): రాష్ట్రంలో భూముల విలువలు పెరుగనున్నాయి. ఈ ఏడాది ఆగస్టు ఒకటో తేదీ ఇవి అమల్లోకి రానున్నాయి. ఈ మేరకు స్టాంప్స్ అండ్

మిగతా 2 లో



## ఢిల్లీలో నీటి సమస్యపై కేటీఆర్ ట్విట్టర్ ట్వీట్

### ఏదైతే అదే కానివ్వండి అంటూ కేటీఆర్ ట్వీట్

హైదరాబాద్, జూన్ 16 (తీన్మార్ న్యూస్): దేశ రాజధాని ఢిల్లీలో నీటి సమస్య తీవ్రమైంది. దీంతో ఢిల్లీ మంత్రి అతిషి ఏకంగా ఢిల్లీ సీపీకి వాటర్ పైపులైన్లకు భద్రత కల్పించాలని కోరడం హాట్ టాపిక్‌గా మారింది. ఈ నేపథ్యంలో ఢిల్లీ నీటి సమస్యపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ట్విట్టర్ వేదికగా స్పందించారు. భారతదేశంలో పొలిటికల్ సక్సెస్ అంటే నీరు, విద్యుత్, రోడ్లు, ఉద్యోగాలు, నిత్యావసర వస్తువుల ధరలు వంటి సమస్యలు తీర్చడం కాదు. ఇమాజినరీ ఇష్యూలు (ఊహాజనిత సమస్యలు), అవగాహనలు నిర్మించి ఎన్నికలు గెలిచినప్పుడు వాస్తవ సమస్యలపై పనిచేయడానికి రాజకీయ పార్టీలకు ప్రోత్సాహం ఎక్కడ ఉందని కేటీఆర్ ప్రశ్నించారు. వారు చెప్పినట్లే ఏదైతే అదే కానివ్వండి. కేటీఆర్ ట్వీట్ చేశారు.



## తెలంగాణలో భారీ వర్షాలు కురిసే అవకాశం

### హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడి

తెలంగాణ బ్యూరో, జూన్ 16 (తీన్మార్ న్యూస్): తెలంగాణలో రాగల నాలుగు రోజులు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం పేరొంది. రాయలసీమ నుంచి మధ్య బంగా ళాఖాతం వరకు సముద్ర మట్టానికి 3.1 నుంచి 5.8 కిలో మీటర్ల ఎత్తు వరకు ఏర్పడిన ద్రోణి ప్రభావంతో ఆసిఫాబాద్ , మంచిర్యాల, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్లగొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రిభువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మలాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి జిల్లాల్లో ఈదురు గాలులతో కూడిన వర్షం కురిసే అవకాశం ఉందని పేరొంది.

## జంట నగరాల్లో ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు

### హోమ్ గార్డులను రిక్రూట్ చేసుకోవాలి



హైదరాబాద్, జూన్ 16 (తీన్మార్ న్యూస్): వర్షాకాలం సీజన్ ప్రారంభమైన నేపథ్యంలో జంట నగరాల్లో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. మంత్రులతో కలిసి కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను సందర్శించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ఎఫ్ఎం రేడియో ద్వారా ఎప్పటికప్పుడు ట్రాఫిక్ అలర్ట్స్ అందించేలా ఏర్పాట్లు చేయాలని చెప్పారు.ఈ సీజన్‌లో ట్రాఫిక్ ఇబ్బందులతో పాటు, నీరు నిలుస్తున్న ప్రాంతాల్లో తీసుకోవలసిన చర్యలపై పలు సూచనలు చేశారు. ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ఫిజికల్ పోలీసింగ్ విధానం

మిగతా 2 లో

## ఓ ఇంటి నెల కరెంట్ బిల్లు రూ.7,37,440..!

- ఓ పరిశ్రమకో.. ఓ సంస్థకో సంబంధించి అనుకుంటే పొరపాటే
- పేద కుటుంబం ఇంటికి వచ్చిన నెల బిల్లు..?
- లబోదిబోమంటున్న వినియోగదారులు

వికారాబాద్, జూన్ 16 (తీన్మార్ న్యూస్): వికారాబాద్, జూన్ 16 (తీన్మార్ న్యూస్): జిల్లాలో కరెంట్ బిల్లులు మోత మోగిస్తున్నాయి. ఇప్పటికే నిత్యావసర ధరలు పెరిగి కష్టంగా మారిన పేద, మధ్యతరగతి ప్రజల బతుకులు. విద్యుత్తు బిల్ కలెక్టర్ల నిర్లక్ష్యంతో వచ్చిన అధిక విద్యుత్తు బిల్లులను చూసి వారు లబోదిబోమంటున్నారు. జూన్

మిగతా 2 లో



Southern Power Distribution company of Telan...
111432610

Bill Details HIDE

Customer Name : YENKEPALLY GOPAL
Bill Number : A340001073
Bill Date : 12-Jun-2024

₹ 7,37,440

Due Date: 26-Jun-2024

Last paid ₹61 on 11 May 2024



## విమానాశ్రయంలో రాజా సింగ్‌ను అదుపులోకి తీసుకున్న పోలీసులు

### పోలీసు ఎస్కార్ట్‌తో ఆయన ఇంటికి తరలించిన పోలీసులు

హైదరాబాద్, జూన్ 16 (తీన్మార్ న్యూస్): బీజేపీ నేత, గోషామహల్ ఎమ్మెల్యే రాజా సింగ్‌ను శంషాబాద్ విమానాశ్రయంలో పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మెదక్‌లో ఇటీవల గో హత్య కారణంగా జరిగిన అల్లర్లలో గాయపడ్డవారిని

మిగతా 2 లో

## జస్టిస్ నర్సింహారెడ్డి వైదొలగాలని అనడం ధిక్కరణకు నిదర్శనం

**మొదటి పేజీ తరువాయి**

సరిపోయేదని, అందుకు భిన్నంగా కమిషన్ నియామకాన్ని తప్పుబట్టి చైర్మన్ బాధ్యతల నుంచి వైదొలగాలంటూ సూచించడం దారుణమన్నారు. 'ఇది ముమ్మాటికీ ధిక్కరణ కిందకే వస్తుంది. తక్షణమే కేసీఆర్‌ని అరెస్ట్ చేసి విద్యుత్ కొనుగోళ్లలో జరిగిన అవినీతి, అక్రమాలపై విచారణ జరిపి వాస్తవాలను నిగ్గు తేల్చాల్సిన అవస రం ఉంది' అని డిమాండ్ చేశారు. ప్రభుత్వానికి నిజంగా చిత్తశుద్ధి ఉంటే తక్షణమే కేసీఆర్‌తో సహా విద్యుత్ కొనుగోళ్లు, కాళేశ్వరం, గొర్రెల పంపిణీ స్కాంలలో అవినీతికి పాల్పడ్డ వారిని అరెస్ట్ చేయడంతోపాటు వాస్తవాలను ప్రజల ముందుంచాలన్నారు. సీఎంగా పనిచేసిన కేసీఆర్‌కు రాష్ట్ర ప్రభు త్వం నియమించిన కమిషన్‌కు కనీస గౌర వం ఇవ్వాలనే ఇంగిత జ్ఞానం లేకపోవడం శోచనీయమన్నారు. ఈ మేరకు శనివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ కమిషన్ ఏర్పాటే తప్పు అని అనుకుంటే దీనిపై ముందే కేసీఆర్ కోర్టుకు ఎందుకు వెళ్లలేదని ప్రశ్నించారు. తెలంగాణ ఉద్యమ సమయంలో జస్టిస్ నర్సింహారెడ్డి నిజాయితీ, ధైర్యసాహసాలను కేసీఆర్ ప్రశంసించిన సంగతి మర్చిపోయారా అని ప్రశ్నించారు. విద్యుత్ కొనుగోళ్లలో జరిగిన తప్పిదాలను ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ (ఈఆర్సీ)పై నెట్టేసి కేసీఆర్ తప్పించుకోవాలని చూస్తున్నారా అని నిలదీశారు. ఈఆర్సీ నిర్ణయాలను నర్సింహారెడ్డి కమిషన్ ఇంతవరకు ఎక్కడా ప్రశ్నించలేదు. నాటి కేసీఆర్ సర్కార్ విధానపరమైన నిర్ణయాలు, వాటి ఆధారంగా జరిగిన అవి నీతి, అక్రమాలపైనే విచారణ జరుపుతున్నారు తప్ప ఈఆర్సీపై కాదు. ఈ విషయం తెలిసి కూడా కేసీఆర్ తన తప్పిదాలను కప్పిపుచ్చుకోవడానికి ఈఆర్సీ ని వివాదంలోకి లాగి బదనాం చేయడం సిగ్గు చేటు అని బండి సంజయ్ మండిపడ్డారు. తెలంగాణ బిడ్డ జస్టిస్ నర్సింహారెడ్డి అని సంబోధిస్తూనే ఆయన వ్యక్తిత్వాన్ని దెబ్బతీసేలా కేసీఆర్ పేర్కొనడం దుర్మార్గమన్నారు. తెలంగాణ ఉద్య మంలో అగ్రభాగాన ఉంటూ ఉస్మానియా వర్సిటీలో వేసిన ముళ్ల కంచెను తీసివేయాలంటూ పోలీ సులకు ఆదేశాలు జారీ చేసిన తెలంగాణ ముద్దు బిడ్డ నర్సింహారెడ్డి అని తెలిపారు. తన తప్పులు, అవినీతి, అక్రమాలను కప్పిపుచ్చుకునేందుకు కేసీఆర్ ఎందాకైనా వెళతారనే దానికి ఈ ఉదంతం ఒక నిదర్శనమన్నారు. నాడు ఎమ్మెల్యేల కొనుగోళ్ల డ్రామా వ్యవహారం కోర్టు పరిధిలో ఉండగా... ప్రెస్‌మీట్ నిర్వహించి న్యాయస్థానాలను ప్రభావితం చేసేలా ఇదే తరహాలో ఎదురుదాడి చేసి బీజేపీపై అభాండాలు మోపి రాజకీయ లబ్ధిపొందాలనుకుని భావిస్తే కోర్టు పరిధిలో ఉన్న అంశంపై ఇంగిత జ్ఞానం లేకుండా మాట్లాడతారా అంటూ అత్యున్నత న్యాయస్థానం చివాట్లు పెట్టిన సంగతి కేసీఆర్ మర్చిపోయినట్లున్నారని పేర్కొన్నారు. బీఆర్ఎస్ నేతల అవినీతి, అక్రమాలపై ఆధారాలున్నప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం బాధ్యులను అరెస్ట్ చేయకపోవడం వెనుక ఉద్దేశం ఏమిటి? అని సంజయ్ ప్రశ్నించారు.

## విమానాశ్రయంలో రాజా సింగ్‌ను అదుపులోకి తీసుకున్న పోలీసులు

**మొదటి పేజీ తరువాయి**

పరామర్శించేందుకు ఎమ్మెల్యే రాజా సింగ్ మెదక్ వెళ్తున్నారని పోలీసులకు సమాచారం అందింది. ఈ క్రమంలో రాజా సింగ్‌ను ముందస్తుగా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ముంబై నుంచి శంషాబాద్ విమానాశ్రయం చేరుకున్న రాజా సింగ్‌ను ఆర్జీఐఏ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పోలీసు ఎస్కార్ట్‌తో రాజా సింగ్ ను పోలీసులు ఆయన ఇంటికి తరలించారు. మెదక్ జిల్లా కేంద్రంలో గో హత్యకు సంబంధించి రెండు వర్గాల మధ్య తీవ్ర వివాదం జరిగింది. ఈ వివాదం కాస్త భౌతిక దాడులకు పాల్పడే స్థాయికి చేరింది. ఈ ఘర్షణలో పలువురు తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని అదుపులోకి తెచ్చారు. ఈ క్రమంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. దాడుల నేపథ్యంలో బీజేపీ నేతలు మెదక్ పట్టణ బంద్‌కు పిలుపునిచ్చారు. దీంతో పోలీసులు అప్రమత్తమయ్యారు. ఘర్షణలను ప్రోత్సహిస్తే సీరియస్ యాక్షన్ తీసుకుంటామని ఐజీ రంగనాథ్ హెచ్చరించారు. గొడవలకు బాధ్యులైన వారిని ఎవరినీ విడిచిపెట్టమని వార్నింగ్ ఇచ్చారు.

## తెలంగాణలో గనుల వేలంపై కేంద్రం సీరియస్

**మొదటి పేజీ తరువాయి**

చేసింది. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వానికి 11 బ్లాకుల జియాలాజికల్ నివేదికలను పంపినట్లు అధికారిక వర్గాలు తెలిపాయి. వీటిలో ఐదు సున్నపురాయి, ఐదు ఇనుప ఖనిజం, ఒకటి మాంగనీస్ బ్లాకు ఉన్నట్లు వెల్లడించారు. గనుల వేలంపై కేంద్ర గనుల శాఖ రాష్ట్ర ప్రభుత్వానికి పలుమార్లు గుర్తు చేసినప్పటికీ.. ఒక్క బ్లాక్‌ను కూడా వేలం వేయలేదని సదరు వర్గాలు పేర్కొన్నాయి. ఈ నేపథ్యంలో జూన్ 30 నాటికి కచ్చితంగా కనీసం ఆరింటికి వేలం పూర్తిచేయాలని సూచిస్తూ తెలంగాణ ప్రభుత్వానికి కేంద్ర మంత్రిత్వశాఖ లేఖ రాసింది. ఈ విషయంలో విఫలమైతే, ఆ ప్రక్రియను కేంద్రమే చేపట్టాల్సి వస్తుందని తేల్చి చెప్పింది. కాగా, దేశంలో గనుల వేలం(మినరల్ బ్లాక్స్ ఆక్షన్) ప్రక్రియ 2015లో ప్రారంభమైంది. 2021లో ఈ నిబంధనలను సవరించారు. వాటి ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం నిర్దిష్ట గడువులోగా వేలం ప్రక్రియను పూర్తి చేయాలి. లేని పక్షంలో వాటిని నిర్వహించే అధికారం కేంద్రానికి వస్తుంది. ఈ కొత్త విధానం అమల్లోకి వచ్చినప్పటి నుంచి దేశవ్యాప్తంగా 354 ప్రధాన మినరల్ బ్లాక్‌లను వేలం వేశారు. 48 చోట్ల ఉత్పత్తి ప్రారంభమైంది. దీంతో సదరు రాష్ట్ర ప్రభుత్వాల ఆదాయం గణనీయంగా పెరిగింది. ఈ క్రమంలోనే, తెలంగాణలో మేజర్, మైనర్ మినరల్ బ్లాకులను వేలం పద్ధతిలో కేటాయించేందుకు గనులశాఖ సిద్ధమైందని, సంబంధిత రాష్ట్ర ప్రభుత్వ వర్గాలు ఇటీవల తెలిపాయి. ఖనిజాల వారీగా ప్రతిపాదనల్ని ప్రభుత్వానికి పంపినట్లు వెల్లడించారు. ఇందులో మూడు సున్నపురాయి బ్లాకులు కాగా, మరో 12 చిన్నతరహా ఖనిజాలని తెలిసింది తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఆమోదం రాగానే వేలం ప్రక్రియను ప్రారంభించాలని గనుల మంత్రిత్వ శాఖ భావిస్తున్నట్లు తెలుస్తోంది. వేలంలో అర్హత సాధించిన వారికి ఆయా గనుల్ని 20 ఏళ్ల పాటు లీజుకు ఇచ్చే అవకాశం ఉంది

## ఆగస్టు 1 నుండి పెరగనున్న భూముల రేట్లు

**మొదటి పేజీ తరువాయి**

రిజిస్ట్రేషన్ శాఖ శనివారం కీలక ఉత్తర్వులు జారీ చేసింది. గ్రామీణ ప్రాంతాలతోపాటు పట్టణ ప్రాంతాల్లో ఏ రకంగా భూముల విలువను సవరించాలనే దానిపై మార్గదర్శకాలు విడుదల చేసింది. గ్రామాల్లో హైవే రోడ్లకిరువైపులా పారిశ్రామిక ప్రాంతాలు ఉన్నచోట సర్వే నెంబర్లను గుర్తించి, వాటికి ప్రత్యేకంగా అక్కడున్న బహిరంగ మార్కెట్ విలువ ఆధారంగా మార్కెట్ వాల్యూ సవరించాలని సూచన చేసింది. రియల్ ఎస్టేట్ డీలర్ల బ్రోచర్లు, ప్రకటనలను కూడా పరిగణనలోకి తీసుకోవాలని మార్గదర్శకాల్లో స్పష్టం చేశారు. గ్రామంలో పెద్దలు, రెవెన్యూ అధికారులు, పంచాయతీ అధికారులు భూముల బహిరంగ మార్కెట్ విలువను నిర్ధారిస్తారు. వ్యవసాయ భూములకు సంబంధించి ప్రస్తుత బహిరంగ మార్కెట్ విలువలను రెవెన్యూ, పంచాయతీ అధికారులు నిర్ణయిస్తారు. ఇక మున్సిపాలిటీ, కార్పొరేషన్‌లో కొత్తగా చేర్చిన గ్రామాల్లోనూ బహిరంగ మార్కెట్ వాల్యూకు అనుగుణంగా భూముల విలువను పెంచనున్నారు. ఈ నెలాఖరు వరకు పెంపు ప్రతిపాదనలను ఫైనల్ చేయాలని స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ డిపార్ట్‌మెంట్ అధికారులకు ఆదేశాలు జారీచేశారు. వీటిపై జులై ఒకటో తేదీ నుంచి వెబ్ సైట్ ద్వారా అభ్యంతరాలు స్వీకరించనున్నారు.

**మీటింగ్స్ షెడ్యూల్**

జూన్ 18 నుంచి-మార్కెట్ విలువ పెంపుపై ఆర్డీవో, అడిషనల్ కలెక్టర్లతో మీటింగ్.
జూన్ 23- మార్కెట్ వాల్యూ పూర్తి చేయడం.
జూన్29 -మార్కెట్ వాల్యూ ను రివిసన్ చేసే కమిటీల అప్రూవల్.
జులై 1-సలహాలు, సూచనలు, అభ్యంతరాలు తీసుకునేందుకువెబ్ సైట్ లో వివరాలు.
జులై 15-సలహాలు ఇచ్చేందుకు చివరి తేదీ.. జులై 24-వాల్యూ ఫైనల్ అప్రూవల్.
జులై 31 -డేటా ఎంట్రీ ఆగస్టు 1-మార్కెట్ వాల్యూ పెంపు అమలు.

## ప్రభుత్వమిచ్చే రుణాలను సద్వినియోగం చేసుకోవాలి

**మొదటి పేజీ తరువాయి**

వార్షిక రుణ ప్రణాళిక 2024-25'ను మంత్రి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ రూ.20వేల కోట్లను 3,66,273 సంఘాలకు ఇవ్వాలని లక్ష్యంగా నిర్ణయించినట్లు చెప్పాడు తమ ప్రభుత్వం వచ్చిన తర్వాత మహిళల అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామనీ, మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాల క్రింద రూ. 264.34 కోట్లు ఇవ్వనున్నట్టు తెలిపారు. ఇందుకోసం డిసెంబర్ 2023 నుంచి మార్చి 2024 వరకు అడ్వాన్సు నిధులు విడుదల చేసినట్లు తెలిపారు. సంఘాల మహిళలకు రూ.10 లక్షల వరకు ప్రమాద బీమా, రూ.2లక్షల వరకు అప్పును కల్పించనున్నట్టు తెలిపారు. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల స్కూల్ యూనిఫామ్స్ కుట్టుపని మహిళా సంఘాలకు అప్పగించినట్టు తెలిపారు. అన్ని ప్రధాన ప్రాంతాల్లో మహిళా శక్తి క్యాంటీన్లను ఏర్పాటు చేయాలని నిర్ణయించామన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం క్రింద ఇల్లు లేని వారికి ఇంటి స్థలం, రూ.5 లక్షల ఆర్థిక సాయం చేస్తామన్నారు. మహాలక్ష్మి పథకం కింద మహిళలకు రూ. 2,500 ఇస్తామన్నారు.

## ఓ ఇంటి నెల కరెంట్ బిల్లు రూ.7,37,440..!

**మొదటి పేజీ తరువాయి**

నెలకు సంబంధించి వికారాబాద్ జిల్లా కేంద్రంలోని పలు కాలనీల్లో భారీగా కరెంట్ బిల్లులొచ్చాయి. గతంలో వచ్చే విద్యుత్తు బిల్లులతో పోలిస్తే జూన్ నెలకు సంబంధించి రెండింతలు, మూడింతలు పెరుగడం గమనార్హం. బిల్ కలెక్టర్లు విద్యుత్తు బిల్లులను నెలరోజులకు కాకుండా 40-45 రోజుల మధ్య తీస్తుండడంతో స్లాబ్‌లు మారి భారీగా కరెంట్ బిల్లులు వస్తున్నాయని వినియోగదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. జిల్లా కేంద్రంలోని ఎన్నెపల్లితోపాటు పలు కాలనీల్లో భారీగా వచ్చిన కరెంట్ బిల్లులను నుంచి వినియోగ దారులు షాక్‌కు గురవుతున్నారు. వికారాబాద్ జిల్లా కేంద్రంలోని ఓ వినియోగదారుడికి మే నెలకు సంబంధించి రూ.297 విద్యుత్తు బిల్లురాగా, జూన్ నెలకు రూ. 546 వచ్చింది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి విద్యుత్తు బిల్ కలెక్టర్ల నిర్లక్ష్యంపై చర్యలు తీసుకోవాలని వినియోగదారులు కోరుతున్నారు.

# బోనం.. ఘనం



**మొదటి పేజీ తరువాయి**

కార్యక్రమాలు ఉంటాయన్నారు. 29న అక్కన్న మాదన్న ఆలయం వద్ద అంబారీపై ఊరేగింపు ఉత్సవం, ఆ తర్వాత ఘటాల ఊరేగింపు, నిమజ్జనంతో బోనాల జాతర ముగుస్తుందని మంత్రి వివరించారు. ఆషాఢ బోనాలకు ఏర్పాట్లపై హైదరాబాద్ ఇంచార్జి మంత్రి పొన్నం ప్రభాకర్, జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ మోతె శ్రీలతా శోభన్ రెడ్డి, రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్, దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, కమిషనర్ హన్మంత రావుతో కలిసి శనివారం జూబ్లీహిల్స్ లోని ఎంసీఆర్ హెచ్ఆర్ డీలో అన్ని శాఖల అధికారులతో ఆమె సమీక్షా సమావేశం నిర్వహించారు. సమావేశంలో మంత్రి సురేఖ మాట్లాడుతూ హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాల కలెక్టర్లు రివ్యూ మీటింగ్స్ నిర్వహించాలని ఆదేశించారు. బోనాల పండుగ ముగిసేవరకు అధికారులందరూ కోఆర్డినేషన్ తో పని చేయాలని చెప్పారు. బోనాల తేదీలు, పూర్తి వివరాలతో త్వరలోనే క్యాలెండర్ రిలీజ్ చేస్తామన్నారు. సమావేశంలో దేవాదాయ శాఖ, జీహెచ్ఎంసీ, ఆర్ అండ్ బీ, పోలీస్, ట్రాన్స్ కో, ఆర్టీసీ, రైల్వే, ఐ అండ్ పీఆర్, హెచ్ఎండబ్ల్యూఎస్ ఎస్ బీ, సివిల్ సప్లైస్, పురావస్తు, వైద్యారోగ్య శాఖ, సాంస్కృతిక శాఖ, మెట్రో రైల్, క్యూరేటర్ (అటవీశాఖ), అగ్నిమాపక ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

**వివిధ శాఖల అధికారులకు ఆదేశాలు జారీ**

బోనాల పండుగ సందర్భంగా ప్రభుత్వం తరఫున 28 దేవాలయాల్లో పట్టు వస్త్రాలు సమర్పించనున్నట్టు మంత్రి కొండా సురేఖ తెలిపారు. వీటిలో గోల్కొండ జగదాంబిక, సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి, పాతబస్తీలోని లాల్ దర్వాజ సింహవాహిని మహంకాళి, మీర్ ఆలం మండిలోని మహాకాళి సహిత మహాకాళేశ్వర ఆలయాలు, శాలిబండలోని అక్కన్న మాదన్న, చార్మినార్ లోని భాగ్యలక్ష్మి, కార్వాన్ లోని దర్బార్ మైసమ్మ, సబ్జీ మండిలోని నల్లపోచమ్మ, చిలకలగూడలోని కట్ట మైసమ్మ (మొత్తం 9) ఆలయాల్లో మంత్రులు పట్టు వస్త్రాలు సమర్పిస్తారని వెల్లడించారు. మిగతా19 ఆలయాల్లో దేవాదాయ శాఖ ఉన్నతాధికారులు గానీ, ప్రజాప్రతినిధులు గానీ పట్టు వస్త్రాలు సమర్పిస్తారని పేర్కొన్నారు. బోనాల సందర్భంగా రద్దీని దృష్టిలో ఉంచుకుని అదనపు బస్సులను కేటాయించేలా చూడాలని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ను మంత్రి సురేఖ కోరారు. మెట్రో రైల్ సర్వీసులను కూడా పెంచాలని అధికారులను కోరారు. మహిళలు పెద్ద ఎత్తున పాల్గొంటారు కాబట్టి షీ టీమ్స్ అలర్ట్ గా ఉండాలన్నారు. విద్యుత్ అంతరాయం కలగకుండా చూడాలని ఆ శాఖ అధికారులకు సూచించారు. వర్షాకాలం నేపథ్యంలో విపత్తు నిర్వహణ విభాగం వేగంగా స్పందించాలని ఆదేశించారు. అగ్నిమాపక శాఖ తమ సిబ్బందితోపాటు వాలంటీర్లను కూడా వినియోగించుకోవాలని చెప్పారు. భక్తులకు తాగునీరు, టాయిలెట్స్ వంటివి ఏర్పాటు చేయాలని, వేడుకల నిర్వహణకు ఆశా, అంగన్ వాడీ కార్యకర్తల సహాయం తీసుకోవాలని చెప్పారు. ఏనుగు అంబారీపై ఊరేగింపు కోసం కర్నాటక నుంచి ఏనుగును తీసుకొస్తున్నట్టు మంత్రి వెల్లడించారు. దేవాలయాల కమిటీలతో త్వరలోనే మీటింగ్ నిర్వహించి జాతర ఏర్పాట్లను పూర్తి స్థాయిలో సమీక్షిస్తామన్నారు.

**భక్తులకు ఇబ్బందులు రానివ్వొద్దు: పొన్నం**

ప్రజాస్వామిక తెలంగాణలో ప్రజల భాగస్వామ్యంతో అందరూ స్వేచ్ఛగా ఉత్సవాల్లో పాల్గొనేలా ఏర్పాట్లు చేయాలని హైదరాబాద్ ఇన్‌చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారులను ఆదేశించారు. హైదరాబాద్ జంట నగరాల్లో జరిగే బోనాల పండుగకు అధికారులు సమన్వయంతో పని చేయాలని చెప్పారు. దేవాలయాల వద్ద తోపులాటలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అన్ని ఆలయాలను కలర్ లైట్లతో అందంగా ముస్తాబు చేయాలని పొన్నం చెప్పారు. దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, రంగారెడ్డి ఇన్ చార్జి మంత్రి శ్రీధర్ బాబుతో కలిసి దేవాలయాల ప్రతినిధులతో సమావేశాన్ని కూడా ఏర్పాటు చేస్తామన్నారు. బక్రీద్ పండుగకు కూడా అన్ని ఏర్పాట్లు చేయాలని ఇదివరకే ఆదేశించామని, పోలీసులు, ఇతర విభాగాల అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు.

## ఏ విచారణకైనా సిద్ధం అన్న కెసిఆర్ 3నెలల్లోనే మరిచారా..?

**మొదటి పేజీ తరువాయి**

విచారణ జరుపుతున్న జ్యుడీషియల్ కమిషన్ ను తూలనాడుతూ కేసీఆర్ పన్నెండు పేజీల లేఖ రాశారు. అసలు ఆ కమిషన్‌కు అర్హత లేదు. ఆయనే స్వచ్ఛందంగా విచారణ నుంచి తప్పుకోవాలంటూ రిటైర్డ్ న్యాయమూర్తిని నిందిస్తూ కేసీఆర్ తన ప్రకోపమంతా ప్రదర్శించారు. కానీ ఈ రెండు లేఖలు తెలంగాణ ఆత్మగౌరవాన్ని, నాలుగు కోట్ల తెలంగాణ సమాజాన్ని ఒప్పించలేకపోయాయి. పదేండ్లు తెలంగాణను పాలించిన కేసీఆర్ నిజంగానే తప్పు చేయకపోతే ఎందుకు తప్పించుకుంటున్నాడనేది సింపుల్ ప్రశ్న. అసెంబ్లీలో అన్ని పార్టీల సమక్షంలో మేం ఏ విచారణకైనా సిద్ధం అని కమిషన్ వేయాలని పట్టుబట్టి అంగీకరించిన ప్రధాన ప్రతిపక్షానికి అధినేత కేసీఆర్ ఆ విషయాన్ని మూడు నెలల్లోనే మరిచిపోయారా.. హఠాత్తుగా ఆయన ఎందుకు దొంక తిరుగుడు వాదన ఎత్తుకున్నారు? నిజానికి విద్యుత్తు రంగంలో జరిగిన అవినీతి అవకతవకలన్నీ కేసీఆర్ వైపు వేలెత్తి చూపుతున్నాయి. ఈ విద్యుత్తు వెలుగు జిలుగులు వెనుక అవినీతి అవకతవకలు జరిగాయా లేదా అనేది తేల్చేందుకే ప్రభుత్వమే చట్టసభలో అందరి ఆమోదంతో జ్యుడీషియల్ కమిషన్ వేసింది. దీంతో కేసీఆర్‌కు ఒక మంచి అవకాశం దొరికినట్లయింది. అవసరమైతే బహిరంగ విచారణకు డిమాండ్ చేసి అక్కడే తన నిర్ణయాల కుండను బద్దలుకొట్టే అవకాశం ఉంది. తను చేసింది గొప్పలో తప్పులో నాలుగు కోట్ల మంది తెలంగాణ ప్రజలకు జవాబు చెప్పుకునే ఛాన్స్ కూడా దొరికింది. పదేండ్లు సీఎంగా ఉన్న కేసీఆర్ అసలు తప్పు చేయకుంటే తను తీసుకున్న నిర్ణయాలన్నీ, అనుసరించిన విధానాలన్నీ నూటికి నూరుపాళ్లు సొక్కమైతే అనవసరంగా భుజాలెందుకు తడుముకుంటున్నారు? అనేది ఈ లేఖతో కొత్త అనుమానాలకు తావిచ్చినట్లయింది.

**కాలం చెల్లిన టెక్నాలజీ**

దేశంలోనే అత్యధిక ఖర్చుతో చేపట్టిన 1080 మెగావాట్ల భద్రాద్రి థర్మల్ ప్రాజెక్టులో ఉపయోగించిన కాలం చెల్లిన టెక్నాలజీయే ఇప్పుడు వివాదాస్పదమైంది. మణుగూరులో యుద్ధ ప్రాతిపదికన రెండేండ్లకు నిర్మించాలనుకున్న ఈ ప్లాంట్ ఏడేండ్లకు పూర్తయింది. ఈ ప్రాజెక్టులో వినియోగించిన యంత్ర సామగ్రి ప్రభుత్వ రంగ సంస్థ నుంచి కొనుగోలు చేసినప్పటికీ అది కాలం చెల్లినదా పది కాలాలకు ఉపయోగపడే టెక్నాలజీనా అనే విజ్ఞతను గత ప్రభుత్వం విస్మరించింది. అప్పటికే బీహెచ్ఈఎల్‌కు ఆర్డర్ పెట్టిన ఇండియా బుల్స్ ప్రైవేటు సంస్థ వదులుకున్న యంత్ర సామగ్రిని ఈ ప్లాంట్ కు వినియోగించారు. అంటే ఒక ప్రైవేటు కంపెనీకి ఉన్న దూరదృష్టి అప్పటి ప్రభుత్వానికి ఎందుకు కొరవడింది? ఇప్పుడు ఆ భారం తెలంగాణ ప్రజలపై పడిందనేది వాస్తవం కాదా? రెండేండ్లలోనే అత్యధిక రిపేర్లు వచ్చిన ఏకైక ప్లాంట్ ఇదేనని విద్యుత్ ఇంజినీర్లు బాహాటంగానే చెప్పుకుంటున్నారు. ఇది ఎవరి నిర్వాకమో తేలాలి కదా?

**పవర్ ప్లాంట్లపై డబుల్ గేమ్**

ఎక్కడ బొగ్గు నిల్వలు, నీటి లభ్యత అందుబాటులో ఉంటే, వాటికి సమీపంలోనే విద్యుత్తు ప్లాంట్లు నిర్మించాలనేది ప్రపంచవ్యాప్తంగా అంగీకరించిన సహజ సూత్రం. దీంతో బొగ్గు రవాణా భారం కూడా తగ్గడమే కాకుండా బొగ్గు, విద్యుత్తు పంపిణీ, ఫ్లై యాష్ తో ఉత్పత్తి అయ్యే కాలుష్యం తగ్గిపోతుంది. తెలంగాణ ఉద్యమ సందర్భంలో విజయవాడ, రాయలసీమలో థర్మల్ పవర్ స్టేషన్లపై తీవ్ర ఆందోళన వ్యక్తమైంది. బొగ్గు, నీటి నిల్వలున్న తెలంగాణలో పెట్టాల్సిన ప్లాంట్లను ఆంధ్రాకు ఎలా తరలిస్తారు? అని కేసీఆర్ ఉద్యమాన్ని రాజేశారు. ఏకంగా కృష్ణా కమిటీకి ఇచ్చిన నివేదికలోనూ మీరు అదే విషయాన్ని ప్రస్తావించిన విషయాన్ని మరిచిపోయారా? ఇప్పుడు ఆ రెండు పవర్ స్టేషన్లను మీ లేఖలో సమర్థించిన తీరు చూసి తెలంగాణ ఉద్యమకారులు ముక్కున వేలేసుకుంటున్నారు.

**తెలంగాణ సమాజానికి సమాధానం చెప్పాల్సిందే**

దామరచర్లలో ప్లాంట్ నిర్మించేందుకు మీరు సమర్థించుకున్న తీరు చూసి నిపుణులు సైతం నివ్వెరపోయేలా ఉంది. దామరచర్లలో యాదాద్రి ప్లాంట్ ను ఏర్పాటు చేసేందుకు భవిష్యత్తులో పోర్టుల ద్వారా బొగ్గు రవాణా చేసుకోవాల్సి వస్తుందని కావొచ్చు అన్నంత వ్యూహాత్మక ముందుచూపు ఈ లేఖలో గొప్పగా కనిపిస్తోంది. కానీ, భద్రాద్రిలో కాలం చెల్లిన టెక్నాలజీతో ప్లాంట్ నిర్మించేటప్పుడు అదే ముందుచూపు ఎటు పోయింది? అయిదేండ్లలో పూర్తి చేయాల్సిన ప్రాజెక్టుకు పదేండ్లు ఎందుకు పట్టింది? రూ.25 వేల కోట్ల అంచనా రూ.34 వేల కోట్లకు ఎలా పెరిగింది? ఈ అనుమానాలు ఇప్పటికీ నివృత్తి కాలేదు. వీటిపై తెలంగాణ సమాజానికి ఇప్పుడు కాకున్నా.. భవిష్యత్తులోనైనా సరే సమాధానం చెప్పాల్సిన బాధ్యత ముమ్మాటికి కేసీఆర్ పై ఉంది.

**పదేండ్లలో విద్యుత్ రంగం విధ్వంసం**

తెలంగాణ విద్యుత్తు రంగం గడిచిన పదేండ్లలో విధ్వంసమైంది. విద్యుత్తు సంస్థల పేరిట దాదాపు రూ. 83 వేల కోట్ల అప్పులు తెచ్చారు. మరో రూ.80 వేల కోట్లు సంస్థలు నష్టపోయాయి. దాదాపు రూ.60 వేల కోట్లు బకాయిలు పేరుకుపోయాయి. ఇవన్నీ దాచిపెట్టి విద్యుత్తు వ్యవస్థను ఉద్ధరించినట్లు గొప్పలు చెప్పుకోవటం తెలంగాణ ప్రజల కళ్లకు గంతలు కట్టడం కాదా? విద్యుత్తు స్థాపిత సామర్థ్యం 7,778 మెగావాట్ల నుంచి 20 వేల మెగావాట్లకు పెంచినట్లు చెప్పుకోవటం కూడా అతికినట్లు చెప్పిన అబద్ధాల్లో ఇంకొకటి. కేంద్ర ప్రభుత్వం, ప్రైవేటు రంగం, సౌరశక్తితో పెరిగిన సామర్థ్యం తప్ప బీఆర్ఎస్ ప్రభుత్వం చేసింది తక్కువ. చెప్పుకున్నది ఎక్కువ. 800 మెగావాట్ల కేటీపీఎస్ ఏడో దశ ప్రాజెక్టు కూడా కాంగ్రెస్ హయాంలోనే చేపట్టిన ప్రాజెక్టు బీఆర్ఎస్ పూర్తి చేసింది.

**కాంట్రాక్టర్ల ప్రయోజనాలకే**

సబ్ క్రిటికల్ ప్లాంట్లపై అప్పుడు ఎలాంటి ఆంక్షలు లేవని చాంతాడంత వివరణతో సమర్థించుకున్నతీరు జుగుప్సాకరం. బీహెచ్ఈఎల్ కంపెనీకి నామినేషన్ పద్ధతిలో పనులు అప్పగించటంలో తప్పేమీ లేదనే మీ వాదన వెనుక రాష్ట్ర ప్రయోజనాలున్నాయా? ఆ పనులు చేపట్టిన సబ్ కాంట్రాక్టర్ల ప్రయోజనాలున్నాయనే ఆరోపణలకు కేసీఆర్ రాసిన లేఖ జవాబు చెప్పలేకపోయింది. ఛత్తీస్‌గఢ్ విద్యుత్తు కొనుగోలు వల్ల ఎలాంటి ఆర్థిక నష్టం వాటిల్లలేదని ఈ లేఖలో ప్రస్తావించిన తీరు విస్మయం కలిగిస్తోంది. వెయ్యి మెగావాట్ల విద్యుత్తును 12 ఏండ్ల పాటు కొనుగోలుకు ఒప్పందం చేసుకున్నది మీరే. వెయ్యి మెగావాట్ల విద్యుత్తును తెచ్చుకునేందుకు ఏకంగా రెండు వేల మెగావాట్ల సామర్థ్యముండే లైన్ల కారిడార్ ను ముందుచూపుతో బుక్ చేసింది మీరే. నష్టం లేకపోతే 2022 ఏప్రిల్ నుంచి ఈ విద్యుత్తును ఎందుకు ఆపేయాల్సి వచ్చింది? ఛత్తీస్‌గఢ్ విద్యుత్తును రూ.3.90కే కొనుగోలు చేసినందుకు సంతోషమే. కానీ ఈ విద్యుత్తు రాష్ట్రానికి చేరేసరికి ఇంధన సర్ ఛార్జీలు, వాటర్ ఛార్జీలు, ఎలక్ట్రిసిటీ డ్యూటీ ఇంటర్ రీజనల్ ఛార్జీలు, కారిడార్ వాడినా వాడకున్నా కట్టిన ఛార్జీలన్నీ కలిపి ఛత్తీస్ గఢ్ విద్యుత్తు ఒక్కో యూనిట్ రూ.10 దాటిపోయిందనేది వాస్తవం కాదా?

**న్యాయ వ్యవస్థపై కేసీఆర్ కన్నెర్ర**

లేఖలో కేసీఆర్ అడుగడుగునా కమిషన్‌ను నిందించారు. స్వచ్ఛందంగా కమిషన్ బాధ్యతల నుంచి తప్పుకోవాలంటూ రిటైర్డ్ జస్టిస్ నరసింహారెడ్డిని డిమాండ్ చేశారు. ఒక రకంగా న్యాయ వ్యవస్థపై తన దురుసుతనాన్ని ప్రయోగించారు. సీఎం హోదాలో ఉన్నప్పుడే ఏకంగా భారత రాజ్యాంగాన్ని మార్చేయాలని మీడియా సమావేశం పెట్టి డిమాండ్ చేశారు. తనకు అవసరమైన మరో సందర్భంలో ఎమ్మెల్యేల కొనుగోళ్ల డ్రామాను రక్తి కట్టించేలా ఆడించిన కేసీఆర్ దేశంలోని హైకోర్టులు, ఏకంగా సుప్రీంకోర్టు న్యాయమూర్తులందరికీ ఆడియో టేపులను, ఫుటేజీలను పంపించి చట్టాన్ని తన చేతుల్లోకి తీసుకున్నారు. అప్పుడు కేసీఆర్‌కు గౌరవపూర్వకంగా కనిపించిన న్యాయ వ్యవస్థ ఇప్పుడు కనిపించకపోవచ్చు. ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ సంస్థలు వెలువరించిన తీర్పులపై ఎంక్వయిరీలు చేయకూడదని, కనీస ఇంగితం కూడా రేవంత్‌రెడ్డి ప్రభుత్వానికి లేదని కేసీఆర్ తన లేఖలో తప్పుబట్టారు.

కానీ ప్రభుత్వం ఈ కమిషన్‌ను నియమించింది ఈఆర్సీల తీర్పులపై కానే కాదనే విషయాన్ని మరిచిపోయారు. అప్పుడు వన్ మ్యాన్ షోగా సీఎం కేసీఆర్ తీసుకున్న నిర్ణయాలు, విద్యుత్తు ప్లాంట్ల ఏర్పాటులో జరిగిన అవినీతి అవకతవకలపైనే ఈ కమిషన్ నియామకం జరిగిందనేది ప్రజలకు తెలుసు. అందుకే ఈ లేఖలో కేసీఆర్ ఊకదంపుడు దబాయింపులు తప్ప వాస్తవాలు లోపించాయి. ఇందులో ఉటంకించిన అంశాలు కూడా నేతి బీరకాయలో నెయ్యిని వెతుక్కున్నట్లుగానే ఉన్నాయి.

## జంట నగరాల్లో ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు

**మొదటి పేజీ తరువాయి**

అనుసరించాలని, సిబ్బంది కొరత ఉంటే హోమ్ గార్డులను రిక్రూట్ చేసుకోవాలని చెప్పారు. ఔటర్ రింగ్ రోడ్డు యూనిట్‌గా తీసుకుని డిజాస్టర్ మేనేజ్‌మెంట్‌ను ఇంటిగ్రేట్ చేయాలని, ఔటర్ లోపల ఉన్న సీసీ కెమెరాలన్నింటిని వీలైనంత త్వరగా కమాండ్ కంట్రోల్‌కు అనుసంధానం చేయాలని ఆదేశించారు. నగరంలో వరద తీవ్రత ఉండే 141 ప్రాంతాలను గుర్తించినట్టు ఈ సందర్భంగా అధికారులు వివరించగా, వరద నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, ఇందుకు సంబంధించి అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేయాలని చెప్పారు. వరద నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టంతో పాటు నీరు ఎక్కువ వచ్చి చేరే ప్రాంతాల నుంచి సునాయాసంగా వరద వెళ్లేలా వాటర్ హార్వెస్ట్‌లను ఏర్పాటు చేస్తున్నట్లు అధికారులు ముఖ్యమంత్రి, మంత్రులకు వివరించారు. ముఖ్యమంత్రితో పాటు ఉపముఖ్యమంత్రి భట్టివిక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, డీజీపీ రవి గుప్త కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను సందర్శించారు.

## నూతన కలెక్టర్ గా దివాకర టి.ఎస్ పదవీ బాధ్యతలు

### ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ ఫలాలను ప్రజలకు చేరవేస్తా



ములుగు, జూన్ 16 (తీన్మార్ న్యూస్): ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ ఫలాలను ప్రజలకు చేరవేయదానికి కృషి చేస్తానని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ తెలిపారు. ఆదివారం కలెక్టర్ ఛాంబర్ లో నూతన జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ కు జిల్లా అధికారులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. జిల్లా కలెక్టరేట్ ఛాంబర్ లో దివాకర్ టిఎస్ పదవీ బాధ్యతలు చేపట్టారు. అనంతరం అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి.శ్రీజ, అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్ మహేందర్ జి, ఆర్డీవో సత్యపాల్ రెడ్డి కలెక్టర్ కు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. మాట్లాడుతూ

జిల్లాలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రతి ఒక్క అర్హులైన లబ్దిదారునికి అందేవిధంగా కృషి చేస్తానని తెలిపారు. త్వరలో శాఖలు వారిగా సమీక్ష నిర్వహిస్తానని, జిల్లా అధికారుల సమన్వయంతో ములుగు జిల్లాలో అభివృద్ధిలో అగ్రస్థానంలో నిలిపేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. జిల్లాలోని అధికారులు నిత్యం ప్రజలకు అందుబాట్లో ఉంటూ ప్రజా సమస్యలను పరిష్కరి%శీ%చాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయదానికి కృషి చేయాలని అధికారులకు దిశా నిర్దేశం చేసారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ పరిపాలన అధికారి అల్లం రాజకుమార్, డిపిఆర్ఓ ఎండి రఫీక్, ములుగు తహసిల్దార్ విజయ భాస్కర్, ఇతర అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# పెద్దపల్లి జిల్లాకు రానున్న కూల్‌డ్రింక్ కంపెనీ కోకా కోలా

### జిల్లాలో రూ. 700 కోట్ల పెట్టుబడితో ఏర్పాటు కానున్న కంపెనీ



పెద్దపల్లి, జూన్ 16 (తీన్మార్ న్యూస్): ప్రముఖ కూల్‌డ్రింక్ కంపెనీ కోకా కోలా పెద్దపల్లి జిల్లాకు రానుంది. ఐటీ, పరిశ్రమల మంత్రి శ్రీధర్ బాబు చొరవతో మాన్యూఫ్యాక్చరింగ్ ప్లాంట్ కోసం ఆ కంపెనీ జిల్లాలో రూ. 700 కోట్ల పెట్టుబడి పెట్టనుంది. మంథని నియోజకవర్గంలోని గోదావరి సమీపంలో ప్లాంట్ ఏర్పాటుకు ఆ కంపనీ ప్రతినిధులు ముందుకు వచ్చినట్టు ఐటీ, పరిశ్రమల శాఖామంత్రి శ్రీధర్ బాబు తెలిపారు.

ఇటీవల అమెరికా పర్యటనకు వెళ్లిన మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్ బాబు అట్లాంటాలోని కోకా కోలా సంస్థ ప్రధాన కార్యాలయంలో సమావేశమయ్యారు. రాష్ట్రంలో పెట్టుబడులకు అనుకూలంగా ఉందని, పరిశ్రమలు పెట్టాలని కంపెనీని మంత్రులు ఆహ్వానించారు. కోకా కోలా విస్తరణలో భాగంగా పెద్దపల్లి జిల్లాలో ప్లాంట్ ఏర్పాటు చేస్తామని కంపెనీ తెలిపినట్టు మంత్రి శ్రీధర్ బాబు ప్రకటించారు. బేవరేజెస్ ఏర్పాటుకు అనుకూలంగా పెద్దపల్లి జిల్లా మంథని ప్రాంతం ఉందని మంత్రి శ్రీధర్ సంస్థ ప్రతినిధులకు వివరించారు. కంపెనీకి కావాల్సిన నీరు, రవాణ, గోడౌన్స్ సదుపాయాల కల్పనకు సహకరిస్తామని మంత్రి హామీ ఇచ్చారు. కంపనీ ఏర్పాటుతో జిల్లాలో ఉన్న కొందరు నిరుద్యోగులకనా ఉపాధి దొరుకుతుంది. కంపెనీ ఏర్పాటు అవుతుందన్న విషయం తెలుసుకొని జిల్లాలోని నిరుద్యోగ యువతతో పాటు ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. పారిశ్రామికీకరణకు దూరంగా ఉన్న మంథని నియోజకవర్గంలో కోకాకోలా ఇండస్ట్రీ ఏర్పాటు అవుతుందనే విషయం మంథని ప్రాంతంలో పాటు జిల్లా ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలకు అనుగుణంగా మంథని ప్రాంతానికి పరిశ్రమను తీసుకురావడానికి మంత్రి చిత్తశుద్ధితో పని చేస్తున్నారని కాంగ్రెస్ లీడర్లు అంటున్నారు. బేవరేజెస్‌కు అవసరమైన నీరు అందించేందుకు మంథని ప్రాంతంలో అన్నారం, సుందిళ్ల రెండు బ్యారేజీలు ఉన్నాయి. ఉమ్మడి కరీంనగర్, ఆదిలాబాద్, వరంగల్‌కు మంథని సెంటర్ పాయింట్‌గా ఉంటుందని, రవాణాకు ఇబ్బందిగా ఉండదని అంటున్నారు. మహారాష్ట్ర నుంచి మంచిర్యాల, గోదావరిఖని, ముత్తారం, మంథని, భూపాలపల్లిని కలుపుతూ నేషనల్ గ్రీన్ హైవే నిర్మాణం జరుగుతోంది. దీంతో పెద్దపల్లిలో ఎలాంటి పరిశ్రమ పెట్టినా ఉత్పత్తులను ఇతర రాష్ట్రాలకు సులభంగా రవాణ చేసుకునే అవకాశం ఉంటుంది. ఈ క్రమంలోనే కంపనీ కోకాకోలా ప్రతినిధులకు గోదావరి తీర ప్రాంతంలోని గుంజపడుగ, అడవిసోమన్‌పల్లికి సంబంధించిన బ్లూప్రింటును వివరించినట్లు తెలిసింది. కోల్‌మైన్స్, ఓసీపీలకు దూరంగా ఉండేలా పరిశ్రమను ఏర్పాటు చేసుకునేలా చర్యలు తీసుకోనున్నారు. పరిశ్రమ ఏర్పాటుకు దాదాపు 300 ఎకరాల భూమి అవసరమని గోదావరి దగ్గరలోని అటవీ ప్రాంతంలో ఏర్పాటుకు ప్రభుత్వ భూమిని కేటాయించనున్నట్లు తెలుస్తుంది. విదేశీ పర్యటన ముగించుకొని మంత్రి శ్రీధర్‌బాబు శనివారం హైదరాబాద్ చేరుకున్నారు. విదేశీ పెట్టుబడులు, పర్యటన వివరాలు సీఎం రేవంత్‌రెడ్డికి వివరించిన తర్వాత కోకాకోల కంపనీతో పాటు ఇతర పెట్టుబడులపై ప్రకటన చేయనున్నట్లు తెలుస్తుంది. ప్రభుత్వ ప్రకటన అనంతరం కంపనీ ఏర్పాటు చేసి ఉత్పత్తి ప్రారంభించడానికి ఒక ఏడాది పట్టే అవకాశం ఉన్నట్లు తెలుస్తుంది.